


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 4 | సంచిక : 14 | సెప్టెంబర్ 20 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-








- మామునూరు విమానాశ్రయానికి సముచితమైన పేరు సూచించాలని ప్రజలకు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టును సాకారం చేసే దిశగా అడుగులు
- భూసేకరణకు రూ.295 కోట్లు కేటాయించి.. ఏఏఐకి భూమి అప్పగించిన ప్రభుత్వం
- పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు కొత్త ద్వారం

## కాకతీయుల చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే పేరుపై ఆసక్తి

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను కోరారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ విమానాశ్రయ ప్రాజెక్టు కార్యరూపం దాల్చే దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, విమానాశ్రయానికి ఎలాంటి పేరు పెట్టాలనే అంశాన్ని ప్రజల ముందుంచారు. ఈ మేరకు శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు.వరంగల్ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసినట్లు సీఎం తెలిపారు. భూసేకరణ కోసం రూ.295 కోట్లు కేటాయించి, సేకరించిన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో జరిగిన సమావేశంలోనూ మామునూరు విమానాశ్రయ పనులను వేగవంతం చేయడంపై చర్చించినట్లు రాష్ట్ర ప్రభుత్వ సమాచారం వెల్లడించింది.

అభివృద్ధికి కొత్త ముఖద్వారం

మామునూరు విమానాశ్రయం కేవలం విమాన రాకపోకలకు పరిమితమయ్యే ప్రాజెక్టు కాదని సీఎం పేర్కొన్నారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు మరిన్ని అవకాశాలు ఏర్పడతాయని వివరించారు. ఉత్తర తెలంగాణలో వరంగల్ కీలక నగరంగా ఎదుగుతున్న నేపథ్యంలో మెరుగైన విమాన కనెక్టివిటీ ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంటోంది.వరంగల్ చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయ రూపకల్పనలో కాకతీయుల చరిత్ర, సంస్కృతి

(మిగతా 2వ పేజీలో..)

## స్టార్టప్‌లే భారతదేశపు యువత సత్తాకు నిదర్శనం..!

దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికిపైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచిందన్నారు. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయని చెప్పారు. ఇది భారతదేశ నూతన ఆర్థికవ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా స్టార్టప్‌ల స్థాపనలో కీలకపాత్ర పోషిస్తున్నారని చూపిస్తోందని వివరించారు.చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను

(మిగతా 2వ పేజీలో..)



## తెలంగాణలో మళ్లీ కుండపోత.. అల్పపీడనంతో అతిభారీ వర్ష సూచన!

- తెలంగాణలో మళ్లీ చురుకైన రుతుపవనాలు.. పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కుండపోత వానలు
- హైదరాబాద్‌లోనూ పలుచోట్ల రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు
- ఈనెల 23-25 మధ్య అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పెరిగే అవకాశం

తెలంగాణలో వర్షాలు మళ్లీ జోరందుకున్నాయి. నిన్నటి నుంచి రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో



(మిగతా 2వ పేజీలో..)

## పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

- రెజీనగర్ ఉపఎన్నిక బరి నుంచి తప్పుకున్న మమత అభ్యర్థి
- మమత బెనర్జీ పట్టుబట్టడంతోనే వెనక్కి వచ్చిన రబీఉల్ ఆలమ్ చౌదరి
- నందిగ్రామ్‌లోనూ మమత వర్గానికి వరుస ఎదురుదెబ్బలు

పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల రాజకీయాలు నాటకీయ పరిణామాలతో ఒక్క సారిగా వేడెక్కాయి. శనివారం



## రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఏర్పడిన వర్షపాతం లోటు పరిస్థితిపై ముసాయిదా తీర్మానం -- 2026

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 19**

రాష్ట్రంలో 2026 నైరుతి రుతుపవనాల కాలంలో ఎల్‌నినో పరిస్థితుల కారణంగా తీవ్రమైన వర్షపాతం లోటు తలెత్తింది. సెప్టెంబర్‌లో రుతుపవనాలు మరింత బలహీనపడుతాయని భారత వాతావరణ శాఖ అంచనాలున్నాయి. 2026 జూన్ 1 నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో సాధారణంగా కురవాల్సిన 664.5 మి.మీ. వర్షపాతానికి గాను 536.5 మి.మీ. మాత్రమే నమోదైంది. 20 శాతం లోటు ఏర్పడింది.




## జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే: కాంగ్రెస్ ఎంపీలు

- జన్వాడ ఫాంహౌస్ ను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీలు
- ఈ ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవన్న ఎంపీ చామల
- అసలు యజమాని ఎవరనే దానిపై అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్య

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడలోని వివాదాస్పద ఫాంహౌస్‌ను (కేటీఆర్ ఫాంహౌస్



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## స్టార్టప్‌లే భారతదేశపు యువత సత్తాకు నిదర్శనం..!

(మొదటి పేజీ తరువాయి)

స్థాపిస్తూ తమతోపాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. ఈ లక్ష్యంతోనే సుమారు రూ.1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుందన్నారు.మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ.15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతోపాటు కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయని మోదీ తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. మీరు మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలని ప్రధాని అన్నారు. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ప్రధాని అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐ+గూ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరేవారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని చెప్పారు.

## పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం మమత బెనర్జీకి షాకిస్తూ పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన రెజీనగర్ అభ్యర్థి రబీఉల్ ఆలమ్ చౌదరి, కొన్ని గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. మమత బెనర్జీ స్వయంగా చొరవ చూపి పట్టుబట్టడంతో ఆయన తిరిగి పోటీలో నిలిచేందుకు అంగీకరించారు.శనివారం ఉదయం, రాష్ట్ర యంత్రాంగం తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తోందని, తమకు అధికారిక పార్టీ గుర్తును కేటాయించలేదని ఆరోపిస్తూ రబీఉల్ ఆలమ్ చౌదరి ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామం మమత వర్గంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. అయితే, వెంటనే రంగంలోకి దిగిన మమత బెనర్జీ ఇతర సీనియర్ నాయకులతో కలిసి ఆయనతో చర్చలు జరిపారు. పార్టీ అధిష్ఠానం ఒత్తిడితో తన మనసు మార్చుకున్న రబీఉల్, తాను పోటీలో కొనసాగుతున్నట్లు మధ్యాహ్నం స్పష్టం చేశారు.అక్టోబర్ 6న రెజీనగర్‌తో పాటు నందిగ్రామ్‌లోనూ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నందిగ్రామ్‌లో మమత వర్గం అభ్యర్థిగా ప్రకటించిన సంచితా ప్రధాన్ దే, ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన అనంతరం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి మమత మద్దతు ప్రకటించగా, ఆ కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌ను 2007 నాటి ఓ పాత హత్య కేసులో పోలీసులు అరెస్ట్ చేయడం గమనార్హం. తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన చీలిక కారణంగా ఎన్నికల సంఘం పార్టీ పేరును, గుర్తును తాత్కాలికంగా స్తంభింపజేసింది. మమత వర్గానికి "మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్" పేరుతో "ఫుట్‌బాల్ ప్లేయర్" గుర్తును, ప్రత్యర్థి వర్గానికి "డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్" పేరుతో "ఎన్వలప్ కవరు" గుర్తును కేటాయించింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమత బెనర్జీ ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరిణామాల మధ్య బెంగాల్ ఉప ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠ రేపుతున్నాయి.

## జన్వాడ ఫాంహౌస్.. నాలాపై కట్టిన అక్రమ నిర్మాణమే: కాంగ్రెస్ ఎంపీలు

(మొదటి పేజీ తరువాయి)

గా ఆరోపణలు) కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల బృందం ఈరోజు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనకు దిగి కాంగ్రెస్ బృందాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ పరిశీలన అనంతరం మాట్లాడిన నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి... జన్వాడ ఫాంహౌస్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని, మురుగునీటి కాలువ (నాలా) పైనే ఈ అక్రమ నిర్మాణాన్ని చేపట్టారని సంచలన ఆరోపణలు చేశారు.ఇంత పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన ఈ ఫాంహౌస్ భూముల వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు దాగి ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేటీఆర్ స్నేహితుడైన ప్రదీప్ రెడ్డి పేరుతో ఈ భూములు ఉన్నప్పటికీ, అసలు యజమానులెవరనే దానిపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. గతంలో సత్యం రామలింగరాజుకు చెందిన భూముల్లోనే ఈ ఫాంహౌస్ నిర్మించారని, శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో ఉన్న ఈ స్థలాల్లో కేటీఆర్ అర్ధాంగి శైలిమతో పాటు ఆయన అత్తగారి పేరిట కూడా భూములు ఉన్నాయని ఆరోపించారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్న హయాంలో తన అధికార దుర్వినియోగానికి పాల్పడి ఈ అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహించారని, గతంలో ఈ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ కెమెరా ఎగురవేసినందుకు రేవంత్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించిన విషయాన్ని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు.



## రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఏర్పడిన వర్షపాతం లోటు పరిస్థితిపై ముసాయిదా తీర్మానం -- 2026

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాలు వర్షాభావ కేటగిరీలో ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. వర్షపాతం లోటు, వర్షాల మధ్య వ్యవధి ఎక్కువగా ఉండటంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. రాష్ట్రంలో వానాకాలం సాధారణ పంటల సాగు విస్తీర్ణం 139.29 లక్షల ఎకరాలుంటే, కేవలం 88 శాతం విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయి. వరి సాగు విస్తీర్ణం దాదాపు 18 శాతం తగ్గింది. పంట మొలకెత్తకపోవటంతో పలుమార్లు విత్తనాలు వేయాల్సి రావటంతో రైతులు, కౌలు రైతులపై పెట్టుబడి భారం ఎక్కువైంది. 2026 సెప్టెంబర్ 15 నాటికి రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో 585 టీఎంసీల సామర్థ్యానికి గాను 241 టీఎంసీల లైవ్ స్టోరేజ్ మాత్రమే ఉంది. గత ఏడాది ఇదే రోజున 497 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గటంతో, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు రిజర్వు చేసుకోవాల్సి ఉంది. ఇప్పుడున్న నీటి నిల్వలు యాసంగి పంటలకు సాగునీటిని అందించేందుకు సరిపోవు. భూగర్భ జలాలు తగ్గటం, చెరువులు, కుంటల్లో ఆశించిన నీటి లభ్యత లేనందున తాగునీటి కొరత తలెత్తే అవకాశముంది. వర్షాభావ పరిస్థితులు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ఉపాధి, పశుసంపద, పశుగ్రాసం లభ్యతపై ప్రభావం చూపుతున్నాయి. సాగునీరు, తాగునీటి సరఫరాకు భూగర్భ జలాలు, విద్యుత్తుపై ఆధారపడే పరిస్థితి పెరుగుతోంది. ఇప్పుడున్న పరిస్థితిని అంచనా వేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించింది. తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణ, సాగుకు అవసరమైన విద్యుత్తు సరఫరాకు అవసరమైన ఉపశమన చర్యలు చేపడుతోంది. పరిస్థితుల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందించాల్సిన అవసరముంది.

## రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితుల వల్ల ఏర్పడిన వర్షపాతం లోటు పరిస్థితిపై ముసాయిదా తీర్మానం -- 2026

(మొదటి పేజీ తరువాయి)

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలైన మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేటలో కుండపోత వానలు పడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగులో ప్రారంభమైన వానలు.. జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకూ విస్తరించాయి. రానున్న కొన్ని గంటల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు.మరోవైపు, రెండు రోజులుగా విరామం ఇచ్చిన వానలు శనివారం సాయంత్రం హైదరాబాద్‌ను ముంచెత్తాయి. నగరం యొక్క దక్షిణ, మధ్య ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హయత్‌నగర్‌లో అత్యధికంగా 63.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) పరిసరాల్లో 59.5, రాజేంద్రనగర్‌లో 44.3, శివరాంపల్లిలో 44 మిల్లీమీటర్ల వర్షం పడింది. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్ష తీవ్రత ఒకేలా లేదు. రాబోయే నాలుగైదు రోజులు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉరుములతో కూడిన వర్షాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో తెలంగాణకు మరో అల్పపీడనం ముప్పు పొంచి ఉంది. సెప్టెంబర్ 23-25 మధ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ అల్పపీడనం ఉత్తర ఆంధ్రప్రదేశ్--దక్షిణ ఒడిశా తీరం వైపుగా పయనిస్తే తెలంగాణలో వర్షాలు మరింత తీవ్రరూపం దాల్చవచ్చు. దీని ప్రభావంతో ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు, దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే, అల్పపీడనం దిశను బట్టి వర్షపాతం విస్తరణలో మార్పులు ఉండొచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఓరుగల్లు ఆకాశానికి కొత్త గుర్తింపు.. ఎయిర్‌పోర్టుకు పేరు సూచించండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిబింబించేలా చూడాలని గతంలో సీఎం సూచించారు. విమానాశ్రయంలో ఎంఆర్ఓ, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని కూడా కేంద్రాన్ని కోరినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

పేరుపై ప్రజల సూచనలు

ఈ నేపథ్యంలో విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. వరంగల్ చరిత్ర, కాకతీయుల వారసత్వం, తెలంగాణ సంస్కృతి, ప్రాంతీయ ప్రత్యేకతలను ప్రతిబింబించే పేరుపై ప్రజల నుంచి సూచనలు వచ్చే అవకాశం ఉంది. విమానాశ్రయం నిర్మాణంతో పాటు దానికి సంబంధించిన గుర్తింపు కూడా ప్రాంత చరిత్ర, సంస్కృతికి అనుగుణంగా ఉండాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మామునూరు విమానాశ్రయానికి టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లి డిసెంబర్‌లో పనులకు శంకుస్థాపన చేసేలా చర్యలు చేపడతామని సెప్టెంబర్ 2న జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపినట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.ఓరుగల్లు చారిత్రక వైభవాన్ని ఆధునిక అభివృద్ధితో అనుసంధానించే ప్రాజెక్టుగా మామునూరు విమానాశ్రయం నిలవాలన్న లక్ష్యంతో పనులు ముందుకు సాగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడు దాని పేరుపై ప్రజల సూచనలకు సీఎం ఆహ్వానం పలికారు.

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.



# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**పోచమ్మ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ ఏ భాస్కర్**

**మన దునియా, సెప్టెంబర్ 19,మంచిర్యాల జిల్లా**

బెల్లంపల్లి పట్టణం పరిసర ప్రాంతాలకు చెందిన వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే పోచమ్మ చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మున్సిపల్ చైర్పర్సన్ స్వాతి, సబ్ కలెక్టర్, తహసీల్దార్, మున్సిపల్,పోలీస్ మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక విగ్రహాలు వచ్చే మార్గం, నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే మార్గం,పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు శోభాయాత్ర మార్గంలో ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చి, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. ప్రస్తుతం అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేపడుతున్నారని, సబ్ కలెక్టర్ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.నిమజ్జన ప్రాంతంలో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో డ్రెడ్జింగ్ ద్వారా లోతును పెంచడంతో పాటు అవసరమైన ఇతర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ తరపున మూడు షిఫ్టుల్లో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 2,800 వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో నిర్వాహకులు, ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన చెరువులు, నిమజ్జన పాయింట్ల వద్ద చిన్నపిల్లలు, వృద్ధులు,ఈత రాని వ్యక్తులు నీటి వద్దకు వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని



తెలిపారు.గూడెం,గోదావరి, చెన్నూర్ టౌన్, బెల్లంపల్లి,తాండూర్ తదితర ప్రాంతాల్లో కూడా నిమజ్జన ఏర్పాట్లు చేపడుతున్నందున ఆయా ప్రాంతాల్లోనూ భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.ప్రధాన నిమజ్జన పాయింట్ల వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్ల ఎత్తును ముందుగానే పరిశీలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అన్ని నిమజ్జన పాయింట్లను జియో ట్యాగింగ్ చేసి, అధికారులు పగలు, రాత్రి వేళల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ సూచనలు,భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని డీసీపీ కోరారు.డీసీపీ వెంట బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ హనోక్ ,బెల్లంపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు.

# తెలంగాణలో ఆర్టీసీ ఎన్నికల సందడి!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 19**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ఆర్టీసీ లో కార్మికులు, ఉద్యోగు లు చాలాకాలంగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. దాదాపు 10 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఇందుకు సంబంధించిన ఎన్ని కల షెడ్యూ ల్‌ను కార్మికశాఖ శుక్రవారం విడుదల చేసింది. ఈనెల 21వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండగా.. అక్టోబర్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 17వ తేదీన ఫలితాలను ప్రకటించనున్నారు. ఆర్టీసీలో చివరి సారిగా 2016 జూలై 19వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. వాస్తవా నికి 2018లోనే తదుపరి ఎన్నికలు జరగాల్సి ఉన్నప్ప టికీ.. అవి నిర్వహిం చలేదు. దీంతో గుర్తిం పు సంఘం ఎన్నికల కోసం కార్మిక సంఘా లు, ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు. తాజాగా షెడ్యూల్ విడుదల కావడంతో ఆర్టీసీలో ఎన్నికల సందడి మొదలైంది. కార్మిక శాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 21వ తేదీన ఎన్నిక ల్లో పోటీ చేసేందుకు యూనియన్ల సమ్మతి తీసుకోనున్నారు.సెప్టెంబర్ 22వ తేదీన యూనియన్లకు ఓటర్ల జాబితాను అందజేసి, అభ్యంత రాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 24వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు దాఖలు చేయడానికి అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 25వ తేదీన తుది ఓటర్ల జాబితా ను యూనియన్లకు అందజేస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన పోటీ చేసే యూనియ న్లకు ఎన్నికల గుర్తు లు కేటాయించడంతో పాటు తుది ఓటర్ల జాబితాను రిటర్నింగ్




అధికారికి అందజేస్తా రు. సెప్టెంబర్ 29వ తేదీన యూనియన్ల కు డమ్మీ బ్యాలెట్ పేపర్లు అందించను న్నారు.అక్టోబర్ 9వ తేదీన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలిం గ్ కొనసాగుతుంది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియను అక్టోబర్ 14, 15వ తేదీల్లో నిర్వహించను న్నారు. అనంతరం అక్టోబర్ 17వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో మెజారిటీ సాధించిన కార్మిక సంఘానికి ఆర్టీసీలో గుర్తింపు లభించనుంది. మొత్తం 11 కార్మిక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కార్మిక శాఖ పంపినట్లు సమాచారం.

# ఢిల్లీ యూనివర్శిటీ ఎన్నికల్లో సంచలనం: ఉపాధ్యక్షుడిగా బస్సు కండక్టర్ కొడుకు చారిత్రాత్మక విజయం

**మన దునియా,న్యూఢిల్లీ:సెప్టెంబర్ 19**

న్యూఢిల్లీ: ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ (డీయూఎస్‌యూ) ఎన్నికల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థి దీపాంశు షోకీన్ చారిత్రాత్మక విజయం సాధించాడు.ఏబీవీపీ, ఎన్ఎస్?యూఐ అభ్యర్థులను భారీ మెజార్టీతో ఓడించి ఉపాధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నాడు. తద్వారా డీయూఎస్?యూ ఎన్నికల చరిత్రలో ఉపాధ్యక్ష పదవిని దక్కించుకున్న తొలి స్వతంత్ర అభ్యర్థిగా దీపాంశు షోకీన్ చరిత్ర సృష్టించాడు.ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ నాలుగు పోస్టులకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీజేపీ అనుబంధ సంస్థ ఏబీవీపీ, కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ఎస్?యూఐ హోరాహోరీగా తలపడ్డాయి. అధ్యక్ష, సెక్రటరీ, జాయింట్ మూడు పోస్టులను ఏబీవీపీ దక్కించుకుంది. ఉపాధ్యక్ష పీఠాన్ని స్వతంత్ర అభ్యర్థి దీపాంశు షోకీన్ కైవసం చేసుకున్నాడు.

ఎవరీ దీపాంశు షోకీన్..

ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనిఎన్ ఎన్నికల్లో ఉపాధ్యక్ష స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి చారిత్రాత్మక విజయం సాధించిన దీపాంశు షోకీన్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాడు. డీయూఎస్?యూ ఎన్నికల చరిత్రలోనే ఉపాధ్యక్షుడిగా విజయం సాధించిన తొలి స్వతంత్ర అభ్యర్థిగా రికార్డ్ సృష్టించాడు. దీంతో ఎవరీ దీపాంశు షోకీన్ అనే నెటిజన్లు ఆరా తీస్తున్నారు.దీపాంశు షోకీన్ పశ్చిమ ఢిల్లీ జిల్లా పీరగఢీ ప్రాంతానికి చెందినవాడు. అతని తండ్రి బస్ కండక్టర్‌గా పనిచేస్తుండగా.. తల్లి అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తుంది. భగత్ సింగ్ కళాశాల నుంచి షోకీన్ గ్రాడ్యుయేట్ అయ్యాడు. యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధం కావాలని అతని కోరుకున్నప్పటికీ షోకీన్ మాత్రం విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించాడు. ఇటీవల ఢిల్లీలోని సత్య నికేతన్‌లో పీజీ వసతి గృహం కూలిపోయిన ఘటన తర్వాత బాధితులకు న్యాయం జరిగే వరకు చెప్పులు ధరించబోనని షోకీన్ శపథం చేసి వార్తల్లో నిలిచాడు.ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి షోకీన్ మొదట ఎన్?ఎస్?యూఐ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశాడు. అయితే, నామినేషన్ ఉపసంహరించుకోవాలని ఎన్?ఎస్?యూఐ కోరడంతో అందుకు షోకీన్ నిరాకరించి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాడు. చివరకు ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ అభ్యర్థులను ఓడించి ఉపాధ్య ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించాడు.

డీయూఎస్‌యూ ఎన్నికల్లో గెలిచింది వీరే..

ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఏబీవీపీ అభ్యర్థి యశ్ దబాస్ విజయం సాధించాడు. ఎన్ఎస్‌యూఐకి చెందిన ప్రత్యర్థి విజయ్ మీనాపై యశ్ దబాస్ గెలుపొందాడు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన దీపాంశు షోకీన్ అనూహ్యంగా ఉపాధ్యక్ష పదవిని దక్కించుకున్నాడు. ఏబీవీపీ, ఎన్ఎస్?యూఐ అభ్యర్థులను షోకీన్ ఓడించాడు. సెక్రటరీ ఎన్నికలో ఏబీవీపీ అభ్యర్థిని రియా ఛాబ్డి విజయం సాధించింది. ఏబీవీపీ అభ్యర్థి లక్ష్య రాజ్ సింగ్ జాయింట్ సెక్రటరీ పదవిని కైవసం చేసుకున్నాడు.




# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి : ప్రత్తిపాటి

**ప్రజా చైతన్యంతోనే రాష్ట్రంలో స్వచ్ఛత, శుభ్రత.**

**నివాసాలతో పాటు.. పరిసరాల్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత**

**చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న చెత్తను తొలగించిన ప్రత్తిపాటి**

**పారిశుధ్య కార్మికులతో కలిసి వ్యర్థాలు తొలగించి, వారితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే**



ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక గొప్ప ఆశయంతో చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని, ప్రజా చైతన్యమే సమాజాన్ని, రాష్ట్రాన్ని శు భ్రపరుస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాట పుల్లారావు పేర్కొన్నారు.ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పారిశుధ్య కార్మికులతో కలిసి చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న చెత్తను తొలగించారు. కుప్పలుగా వేసిన కూరగాయలు, పండ్ల వ్యర్థాలను స్వయంగా తొలగించిన ప్రత్తిపాటి..అనంతరం ప్రజలు, పారిశుధ్య కార్మికులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు చేపట్టి ప్రతి కార్యక్రమంలో, ప్రజా ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్

## హైదరాబాద్‌లో దంచి కొట్టిన వర్షం!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 19**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శనివారం సాయంత్రం భాగ్యనగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావ రణం మారిపోయి, బలమైన ఈదురుగా లులతో కూడిన కుండపోత వర్షం ప్రారంభమైంది. గాలివానతో మొద లైన వాన కొద్దిసేపట్లో నే తీవ్రరూపం దాల్చ డంతో నగరంలోని పలు కీలక ప్రాంతాలు నీట మునిగాయి. బంగాళాఖాతంలో నెలకొన్న వాతావరణ మార్పుల వల్లే ఈ వర్షాలు కురుస్తున్నా యని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.నగరంలోని ఐటీ కారిడార్ సహా ప్రధాన నివాస, వ్యాపార ప్రాంతాలు జలమయ మయ్యాయి. బంజా రాహిల్స్, ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, మెహి దీపట్నం, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, మాదా పూర్, బాలానగర్, మియాపూర్ లలో రహదారులపై నీరు నిలిచిపోయింది. అలాగే నగరంలోని ఉప్పల్, లక్డీకాపూల్, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, కొత్త పేట, ఎల్.బి.నగర్, హయత్‌నగర్ ప్రాంతాల్లో కూడా కుండపోత వాన కురిసింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ, పలు ప్రాంతాల్లోని వినాయక మండపా ల్లోకి వర్షపు నీరు చేర డంతో నిర్వాహకులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

స్తంభించిన ట్రాఫిక్. శనివారం సాయంత్రం వేళ కార్యాలయాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో వర్షం పడటంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. పలు మార్గాల్లో ట్రాఫిక్ నిలిచిపోవ డంతో ప్రయాణం దుర్భరంగా మారింది. ఈ పరిస్థితుల దృష్ట్యా రోడ్లపైకి వచ్చేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్, పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఐటీ టవర్ పనులు పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్!

**మన దునియా,అదిలాబాద్ జిల్లా:సెప్టెంబర్ 19**

స్థానికంగా ఐటి ఉద్యో గాలు అందుబాటు లోకి తెచ్చి యువత కు ఉపాధి కల్పించేం దుకు అదిలాబాద్ కు మంజూరైన ఐటీ టవర్ నిర్మాణ పను లు పూర్తి కావస్తుంది, అతి త్వరలోనే ఆదిలా బాద్ లోని ఐటీ టవర్ ను లాంఛ నంగా ప్రారంభించ నున్నట్లు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రానున్నట్లు డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్, వెల్లడించారు ఆదిలాబాద్ పట్టణ శివారులో నిర్మించిన ఐటీ టవర్‌ను డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను పరిశీలించారు. యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 19**



పార్టీ ఫిరాయింపులపై శుక్రవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,అన్నారు అధికార దాహంతో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో ఫిరాయింపు లకు పాల్పడుతున్నా యని మండిపడ్డారు. హైదరాబాద్ లో అయన మీడియాతో మాట్లాడుతూ.. ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుం డా మరో పార్టీలో చేర డం ప్రజా భీష్టానికి వ్యతిరేకమని కిషన్‌రెడ్డి అన్నారు. దానం నాగేందర్ కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే పార్టీ మారారని పేర్కొన్నా రు. ప్రజల తీర్పుతో ఒక పార్టీ తరపున గెలిచిన తర్వాత.. మరో పార్టీలో చేరే విషయం లో ప్రజల అభిప్రాయాన్ని గౌర వించాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకుని ప్రజాకోర్టు లో సమాధానం చెప్పాలని సూచించారు.అనర్హత వేటు ప్రజా స్వా మ్య విజయమని పేర్కొన్నారు. ఇకనై నా స్పీకర్ పార్టీలకతీ తంగా వ్యవహరించా లని, పార్టీ ఫిరాయిం చిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం మొత్తం వ్యవస్థలను ధ్వంసం చేయడానికి కాంగ్రెస్ వెనుకాడలేద న్నారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు అని పేర్కొన్నారు.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై ఫ్లెక్సీలను తొలగించాలి! ముఖ్యమంత్రికి మాదాసు భాను ప్రసాద్ లేఖ



చిలకలూరిపేట: చిలక లూరిపేట జాతీయ రహదారిపై ప్రమాదకర ఫ్లెక్సీలను నియంత్రించి, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ సామాజికవేత్త, అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖ వ్రాశారు. ఆగస్టు 27న చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.జాతీయ రహదారిపై కూడళ్లు, మలుపులు, కార్నర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న భారీ ఫ్లెక్సీల వల్ల వాహనదారుల దృష్టికి ఆటంకం కలిగే అవకాశం ఉందని తెలిపారు.ప్రమాదకరంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించి, భవిష్యత్తులో అలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు కాకుండా శాశ్వత నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరారు."ప్రచారం కోసం ఏర్పాటు చేసే ఫ్లెక్సీ కంటే ప్రజల ప్రాణం ఎంతో విలువైనది" అని మాదాసు భాను ప్రసాద్ పేర్కొన్నారు.కళ్యాణి సెంటర్, విజయ బ్యాంక్ సెంటర్, నరసరావుపేట సెంటర్, ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్న

## కేసీఆర్ ఫాం హౌస్ భూముల ఎపిసోడ్.. ఎర్రవల్లి రైతులకు నోటీసులు..

**మన దునియా,సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి:సెప్టెంబర్ 19**

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో కేసీఆర్ ఫాం హౌస్ భూముల ఎపిసోడ్?లో కీలక పరిణామం జరిగింది. ఎర్రవల్లిలో సర్వే నెంబర్ 325కు సంబంధించి రైతులకు అధికారులు నోటీసులు ఇచ్చారు మర్కుక్ మండలం ఎర్రవల్లి వద్ద మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్ సమీపంలోని భూములను రెవెన్యూ అధికారులు రెండ్రోజులుగా పరిశీలించాక రైతులకు శనివారం నోటీసులు ఇవ్వడం గమనార్హం. ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ గ్రామాల పరిధిలోని భూముల సర్వే కోసం ఐదు టీమ్స్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.ఏడీ సుదర్శన్ నేతృత్వంలో నలుగురు డిప్యూటీ ఇన్ స్పెక్టర్లతో పాటు మర్కుక్ మండల రెవెన్యూ సిబ్బందిని ఐదు టీమ్?లుగా విభజించి రెండు గ్రామాల పరిధిలో భూముల సర్వే చేపట్టారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్ లోని 388.5 ఎకరాల భూమికి సంబంధించిన బౌండరీలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సర్వే నంబర్ పరిధిలోని కెనాల్?తో పాటు చెరువుల హద్దులను నిర్ధారించనున్నారు.మొదటి రోజు ఎర్రవల్లి గ్రామ పరిధిలోని 325 సర్వే నంబర్?లో భూములను పరిశీలించగా, అక్కడి రైతులు కొందరు అధికారులను అడ్డుకున్నారు. దీంతో రెండో రోజు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతోపాటు పెట్రోలింగ్ నిర్వహించారు. ఇదే సమయంలో మర్కుక్ తహసీల్దార్ కార్యాలయంలో శాటిలైట్ మ్యాప్?లు, భూ రికార్డులను పరిశీలించారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ పరిధిలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ ల్యాండ్స్ ఏమైనా ఉన్నాయా..? అని పరిశీలించారు.




# గురుకుల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి: సిద్దిపేట జిల్లా కలెక్టర్..

**మన దునియా,కొండపాక:సెప్టెంబర్ 19**



కొండపాక: గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు.శనివారం కొండపాక మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల , మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్.. కామన్ డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. స్టోర్ రూమ్ నుంచి వంట సరుకులను విద్యార్థుల 'మెస్ కమిటీ' సమక్షంలోనే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటెండెన్స్, ఓపీ రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బంది సమయపాలనను పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులపై ఏఎన్ఎం, సూపర్‌వైజర్లతో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ఆసుపత్రిలో తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ప్రతివారం శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల వైద్యాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ బాంబే విద్యార్థి ఆత్మహత్య

**మన దునియా,బాంబే:సెప్టెంబర్ 19**



ఐఐటీ బాంబేలో రెండవ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థి, పరీక్ష సమయంలో మొబైల్ ఫోన్ వాడుతూ పట్టుబడిన తర్వాత శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్నాడు. ఐఐటీ పోవాయి క్యాంపస్‌లో గత ఆరు నెలల్లో జరిగిన మూడవ ఆత్మహత్య ఇది. ఆ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, ఎనర్జీ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సాహిల్ వాకోడే అనే ఆ విద్యార్థి, పరీక్ష సమయంలో సమాధానాలు తెలుసుకోవడానికి ప్రశ్నపత్రాన్ని 'చాట్‌జిపిటి' లో అప్‌లోడ్ చేశాడు. ఆ విద్యార్థిపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలూ తీసుకోలేదని అధికారులు తెలిపారు. సంబంధిత బోధకుడు మరియు విభాగ అధిపతి ఆ విద్యార్థితో ఈ విషయంపై మాట్లాడారు. వారు అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి, ఈ సంఘటన అతని విద్యాపరమైన భవిష్యత్తుపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని భరోసా కూడా ఇచ్చారు.

ఏడు నెలల్లో ఐఐటీ బాంబేలో మూడవ ఆత్మహత్య

ఒక విద్యార్థి మరణం పట్ల తాము "తీవ్ర విచారం" వ్యక్తం చేస్తున్నట్లు ఐఐటీ బాంబే ఒక ప్రకటనలో తెలిపింది. "ఈ విషాదకరమైన ఘటనతో ప్రభావితమైన సదరు విద్యార్థి స్నేహితులు, సహాధ్యాయులు, అధ్యాపకులు మరియు ఇతరులకు సంస్థ అండగా నిలుస్తోంది. ఈ మరణానికి దారితీసిన పరిస్థితులపై సంబంధిత అధికారులు విచారణ జరుపుతున్నారు" అని ఆ ప్రకటన పేర్కొంది. తన కుమారుడు వేధింపులకు గురయ్యాడని అతని తల్లి ఆరోపించారు. అతనికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. "నా కుమారుడిని చంపేశారు. అతను తీవ్ర వేధింపులకు గురయ్యాడు. నాకు న్యాయం కావాలి. నేను ఫిర్యాదు చేశాను" అని ఆమె అన్నారు. ఏడు నెలల వ్యవధిలో ఐఐటీ బాంబే క్యాంపస్‌లో నమోదైన మూడవ ఆత్మహత్య ఘటన ఇది. ఫిబ్రవరిలో, హాస్టల్‌లో ఒక ద్వితీయ సంవత్సర విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. జూలైలో, కొత్త సెమిస్టర్ ప్రారంభంలో, 20 ఏళ్ల ద్వితీయ సంవత్సర బీటెక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు వ్యతిరేకంగా ఐఐటీ బాంబే విద్యార్థుల నిరసన వకోడే మరణం గురించిన వార్త వెలుగులోకి వచ్చిన తర్వాత, ఐఐటీ పోవాయి క్యాంపస్‌లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పరిస్థితులపై సంస్థ పూర్తి వాస్తవాలను వెల్లడించడం లేదని నిరసనకారులు ఆరోపించారు. మోసానికి పాల్పడ్డాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థిని ఏడాది పాటు సస్పెండ్ చేస్తామని బెదిరించినట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ఒకవేళ సస్పెండ్ చేస్తే, ఆ విద్యార్థి హాస్టల్ ఖాళీ చేసి క్యాంపస్ బయట నివసించాల్సి ఉంటుందని వారు తెలిపారు. విద్యార్థుల ప్రకారం, ఇలాంటి చర్య వల్ల ఆ విద్యార్థి ఇంజనీరింగ్ కోర్సు నాలుగేళ్ల నుంచి ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పొడిగించబడే అవకాశం కూడా ఉంది.

భయం, ఒత్తిడి కారణంగానే తీవ్రమైన చర్యలుబి

క్రమశిక్షణా చర్యపై ఉన్న భయం, ఒత్తిడి కారణంగానే వాకోడే ఈ తీవ్రమైన చర్య తీసుకుని ఉండవచ్చని నిరసన చేస్తున్న విద్యార్థులు ఆరోపించారు. అయితే, ఈ వాదన స్వతంత్రంగా ధృవీకరించబడలేదు. నిరసన చేస్తున్న విద్యార్థులు సంస్థ యాజమాన్యం నుంచి "జవాబుదారీతనం" కోరారు. "ఈరోజు మా కళాశాలలో ఒక ఆత్మహత్య జరగడమే మా నిరసనకు కారణం. అందుకే మా యాజమాన్యం నుంచి జవాబుదారీతనం, పారదర్శకత, సమాధానాలు కోరుతూ నిరసన తెలిపేందుకు మేము ఇక్కడ సమావేశమయ్యాము," అని ఒక విద్యార్థి చెప్పాడు. "ఇది మొదటి సంఘటన కాదు -- ఈ ఒక్క సంవత్సరంలోనే నాలుగు జరిగాయి, గత రెండు నెలల్లోనే రెండు జరిగాయి. ఇది ఎందుకు జరుగుతోందో, వీటన్నిటి వెనుక కారణాలు ఏమిటో మాకు ఏమాత్రం తెలియడం లేదు," అని అతను జోడించాడు.

# మోహినీ అవతారంలో శ్రీవారు..

**మన దునియా,తిరుమల:సెప్టెంబర్19**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదవ రోజైన అత్యంత ప్రాముఖ్యమైన ఘట్టం చోటుచేసుకుంది.ఉదయం శ్రీవారు జగన్మోహిని అవతారంలో పల్లకిపై దర్శనమివ్వగా, రాత్రి స్వామివారి బ్రహ్మోత్సవాలకే ప్రధాన ఆకర్షణ అయిన గరుడ వాహన సేవ అత్యంత వేడుకగా జరగనుంది.మాడ వీధుల్లో భక్తజన సందోహంసాలకట్ల బ్రహ్మోత్సవాల్లోనే అత్యంత ముఖ్యమైన గరుడసేవను తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తిరుమలకు చేరుకున్నారు. గరుడసేవ దర్శనం కోసం చతుర్మాడ వీధుల్లోని గ్యాలరీల్లో ఇప్పటికే 70 శాతానికి పైగా గ్యాలరీలు భక్తులతో నిండిపోయాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఔటర్ క్యూ లైన్లతో పాటు మాడ వీధుల గ్యాలరీల్లోకి భక్తులు సులభంగా వెళ్లేలా టీటీడీ ప్రత్యేక ప్రవేశ మార్గాలను, డిజిటల్ సూచికలను ఏర్పాటు చేసింది.భక్తులకు నిరంతర సేవలుమాడ వీధుల గ్యాలరీల్లో గంటల తరబడి వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది.గ్యాలరీల్లో వేచి ఉన్న ప్రతి ఒక్కరికీ నిరంతరాయంగా పాలు, సురక్షిత తాగునీరు, అల్పాహారం మరియు అన్నప్రసాదాలను శ్రీవారి సేవకుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల కోసం గ్యాలరీల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు వైద్య బృందాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు.గరుడసేవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టీటీడీ విజిలెన్స్ శాఖ, జిల్లా పోలీసులు సంయుక్తంగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాయి. ముఖ్యంగా మాడ వీధుల్లో తోపులాటలు జరగకుండా సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా ఉంచారు. సివిల్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ సునీల్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదవ రోజైన అత్యంత ప్రాముఖ్యమైన ఘట్టం చోటుచేసుకుంది. ఉదయం శ్రీవారు జగన్మోహిని అవతారంలో పల్లకిపై దర్శనమివ్వగా, రాత్రి స్వామివారి బ్రహ్మోత్సవాలకే ప్రధాన ఆకర్షణ అయిన గరుడ వాహన సేవ అత్యంత వేడుకగా జరగనుంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# పెళ్లైన 18 రోజులకే బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య... అసలేం జరిగింది?

**మన దునియా,యాదాద్రి భువనగిరి జిల్లా,మోటకొండూరు కాటేపల్లి:సెప్టెంబర్ 19**

పెళ్లై పట్టుమని 20 రోజులు కూడా కాలేదు. నవ వధువు కాళ్ళకు ఉన్న పారాణి ఇంకా ఆరనే లేదు. పెళ్లి పందిరి ఇంకా తీయనే లేదు. ఇంతలోనే తీవ్ర విషాదం చోటు చేసుకుంది.నవ వధువు తాను చదువుతున్న కాలేజీపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడటం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. అయితే అదనపు కట్నం భూతం నవ వధువును బలితీసుకుంది అని ఆమె కుటుంబ తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు శారీరక వేధింపులు మరోవైపు మానసిక వేధింపులు తీవ్రమవ్వడంతో మనస్థాపం చెందిన ఆ యువతి ఆత్మహత్యకు పాల్పడింది అని యువతి తల్లి ఆరోపిస్తోంది. ఈ విషాద ఘటనతో కన్నతల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కూతురు చావుకు అల్లుడే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

తెలంగాణలో విషాదం చోటు చేసుకుంది. పెళ్లైన 18 రోజులకే కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే వరకట్న వేధింపులు తాళలేకనే విద్యార్థిని ఆత్మ హత్య చేసుకుందని తెలుస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూదన్ రెడ్డి కుమార్తె పల్లవి (20).. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. పల్లవికి ఆగస్టు 30న చైతన్యపురి పీఎస్ కానిస్టేబుల్‌తో వివాహం జరిగింది.

**వరకట్న వేధింపులే కారణమా?**

పెళ్లైన తర్వాత నుంచి పల్లవి కాలేజీకి వెళ్లలేదు. అయితే గురువారం నుంచి కాలేజీకి పల్లవి హాజరైంది. శుక్రవారం విద్యార్థులు అంతా



వెళ్లిపోయిన తర్వాత 3వ అంతస్తుకు వెళ్లి అక్కడి నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కాలేజి సిబ్బంది తొలుత జీడిమెట్లలోని నీలిమ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతరం మేడిపల్లిలోని శ్రీకర ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ పల్లవి ఆత్మహత్యకు పాల్పడింది.అయితే వరకట్న వేధింపులు తాళలేక తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడింది అని పల్లవి తల్లి సంధ్య.పోలీసులకు ఫిర్యాదు చేసింది.అదనపు కట్నం కోసం భర్త నుంచి శారీరకంగా, మానసికంగా వేధింపులు మొదలయ్యాయని అందువల్లే తన కుమార్తె ఆత్మహత్యకు పాల్పడింది అని పల్లవి తల్లి సంధ్య ఘట్ కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పల్లవి తల్లి ఆరోపించినట్లు అదనపు కట్నమే ఆత్మహత్యకు కారణమా? మరే ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాలేజీకి వెళ్లిన రెండోరోజే ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# అడవితో అక్రమార్జన

**“ పై స్థాయిలో అక్రమాలకు.. కిందిస్థాయిలో చర్యలు.. 4 ఫారెస్టుశాఖ సిబ్బందిలో మనోవేదన**

**“ అందినకాడికి దండుకుంటూ తమను బలిపశువులను చేస్తున్నట్టు ఆవేదన**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

పర్యావరణ పరిరక్షణలో అడవులు అత్యంత కీలకం.. జీవరాశి మనుగడకు ఆధారమై, జీవవైవిధ్యానికి నిలయాలుగా నిలిచేవి అడవులే. అలాంటి అడవిని రక్షించడమే లక్ష్యంగా ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది విశేష కృషి చేస్తుంటారు. వణ్యప్రాణుల వేటను, చెట్ల నరికివేతను అడ్డుకునేందుకు పలు సందర్భాల్లో తమ ప్రాణాలకు తెగించి కృషి చేస్తుంటారు. కొందరు సిబ్బంది, అధికా రులు ఈ విధంగా కృషి చేస్తుంటే.. మరికొందరు ఇందుకు పూర్తిగా విరుద్ధంగా ‘అడవితో అక్రమార్జన’కు తెరలేపుతున్నారు. సదరు అక్రమాలు బయటకు వెలుగుజూసిన వేళ.. ఉన్నతాధికారుల అండతో పలువురు అధికారులు తప్పించుకుంటూ సిబ్బందిపై వేటు వేస్తుండటం పట్ల కిందిస్థాయి సిబ్బంది మనోవేదనకు గురవుతున్నారు. సొంతశాఖలో ప్రస్తుతం తీవ్ర చర్చకు దారి తీస్తుంది.పిండి కొద్ది రొట్టె అన్న చందంగా... చేసిన అవినీతి, అక్రమాలకు తగ్గ శిక్ష అమలు కావాల్సి ఉన్నా.. ఉన్నతాధికారుల ప్రసన్నంతో పై స్థాయి వారికి శిక్షలు మాఫీ అవుతూ కింది స్థాయి సిబ్బందిని బలిపశువులను చేస్తున్నట్టు ఫారెస్ట్ శాఖ తీరుపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరుగు తున్న పలు వరుస ఘటనలు.. తీసుకుంటున్న చర్యల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. రెంజల్ మండల నీల గ్రామంలో బొగ్గుబట్టి విషయంలో ‘ మన దునియా కథనం ప్రచురితం కావడంతో ఫారెస్టు అధికారులు నిర్వాహకుల్లో పలువురిని అరెస్టు చేయించి రిమాండ్కు తరలించిన విషయం విధితమే. ఫారెస్టు శాఖ అనుమతితోనే బొగ్గుబట్టి కొనసాగుతుండగా.. దీనికి సంబంధించి రిజిస్టర్ మెయింటెయిన్ చేయించి అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. రిజిస్టర్, స్టాక్ చూసిన తర్వాతనే పర్మిట్లు జారీ చేయాల్సి ఉంటుంది. అలా చేయకుండా వ్యాపారులకు సహ కరించినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ




క్రమంలోనే తనిఖీలకు వెళ్లిన సమయంలో వేల టన్నుల కలప ఉన్నప్పటికీ తక్కువ చూయించి కేసు నమోదు చేయించినట్టు సొంతశాఖ సిబ్బంది నుంచే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చెట్ల లెక్కను తక్కువ చేసి చూపి కేవలం సెక్షన్ అధికారిని సస్పెండ్ చేసి మమ అనిపించడం సబబుకాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బొగ్గుబట్టిపై నిర్మల్ జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్, హైదరాబాద్ విజిలెన్స్ పార్టీలు వచ్చి తనిఖీ చేసినా.. ఇప్పటి వరకు ఎలాంటి రిపోర్ట్ సమర్పించకపోవడం గమనార్హం. కొందరు అధికారులు హైదరాబాద్లో ఉన్నతాధి కారులను కలిసి ప్రసన్నం చేసుకొని వచ్చినట్టు డిపార్ట్మెంట్లో భోగట్ట.

డీజిల్ లెక్కలు తారుమారు

మరో సుటనలో అటవీశాఖలు జీపు రీడించు ట్యాంపర్ చేసి డీజిల్ లెక్కలు తారుమారు చేసి లక్షల్లో కాజేసినట్టు ఆరోపణలు వచ్చాయి. కాగా గతంలో నిర్మల్ ఫ్లయింగ్ స్కాడ్ వచ్చి విచారణ చేసి క్లీన్ చిట్ ఇవ్వడం పై తీవ్ర విమర్శలు వ్యక్తమ య్యాయి. దీంతో ఆర్టీఐతో ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే ఇప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. సదరు అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నట్టు సమాచారం. అధికారులపై వచ్చే ఫిర్యాదు లపై ఆచీతూచీ వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు.. సిబ్బంది తప్పు లేకున్నా, అవినీతిలో వారి ప్రమేయం లేకున్నా వారిని బలిపశువులను చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తప్పు చేసిన వారిని శిక్షించాలని.. అలా కాకుండా కొందరిని విస్మరించి మరికొందరిని బలిపశువులను చేయొద్దని సిబ్బంది వేడుకుంటున్నారు. ఆయా ఘటనలపై జిల్లా ఫారెస్టు అధికారి స్పందించి విచారణ చేయాలని కోరుతున్నారు.

## సొసైటీలో యూరియా బస్తాలు మాయం..

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : మన దునియా ప్రతినిధి:**

కామారెడ్డి పాల్వంచ మండలం ఈ ఘటన జరిగింది.సొసైటీలో నిల్వ ఉండాల్సిన యూరియా మాయం కావడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నిలదీతతో అధికారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఈ ఘటన పాల్వంచ మండలం ఫరీద్?పేట సొసైటీలో చోటుచేసుకుంది. యూరియా బాగ్స్ మిస్సింగ్ ఫరీద్?పేట గ్రామంలో.. ఫరీద్‌పేట గ్రామంలోని సొసైటీ గోదాం నుంచి 177 యూరియా యూరియా బస్తాలు మాయం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. రైతుల కోసం సొసైటీ అధికారులు ఇటీవల యాప్?లో 2,334 యూరియా బ్యాగులను స్టాక్‌గా చూపించగా, అందులో 2,157 బ్యాగులను రైతులకు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. అయితే మిగిలిన బ్యాగుల కోసం రైతులు యాప్ ఓపెన్ చేసి చూడగా నో స్టాక్ అని చూపిస్తుండటంతో అనుమానం వచ్చింది. లెక్క ప్రకారం ఉండాల్సిన 177 బ్యాగులు తక్కువగా రావడం, గోదాంలో స్టాక్ లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా దొరకని రైతులు సొసైటీ అధికారులను నిలదీయగా వారు పొంతనలేని సమాధానాలు ఇచ్చారని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా మాచారెడ్డి సొసైటీ పరిధిలో వందలాది యూరియా బ్యాగులు ఇదే తరహాలో మాయంమయ్యాయని, ఇప్పుడు ఫరీద్?పేటలో కూడా అదే పరిస్థితి పునరావృతం అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఆన్?లైన్?లో చూపించిన యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, కలెక్టర్ చొరవ తీసుకొని విచారణ జరిపి అర్హులైన రైతులకు యూరియా సకాలంలో అందేలా చూడాలని, బ్యాగులు మాయం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జన్నారం: జల్సాల కోసం ఆటో బ్యాటరీల చోరీ.. యువకుడి అరెస్ట్.

**మన దునియా,మంచిర్యాల జిల్లా జన్నారం:సెప్టెంబర్ 19**

మంచిర్యాల జిల్లా జన్నారం: జల్సాల కోసం ఆటోల బ్యాటరీలను చోరీ చేస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి మరో యువకుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.పోలీసుల




వివరాల ప్రకారం.. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గడ్డి చంద్రశేఖర్, ఎరుకల అరుణ్ కలిసి ఇళ్ల ఆవరణల్లో నిలిపి ఉంచిన ఆటోల నుంచి బ్యాటరీలను చోరీ చేస్తున్నట్లు తెలిపారు. బ్యాటరీలు చోరీకి గురైన విషయంపై ఆటో డ్రైవర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా గడ్డి చంద్రశేఖర్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనలో మరో నిందితుడు ఎరుకల అరుణ్ పరారీలో ఉన్నాడని, అతడి కోసం గాలింపు కొనసాగుతోందని పేర్కొన్నారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీయడానికే కాంగ్రెస్ యాత్ర

- **హరీష్ రావు కు చిత్త శుద్ధి ఉంటే ఫాంహౌస్ భూమిని పేదలకు పంచాలి**
- **ఎన్నికల అఫ్ డవిట్ లో లేని హరీష్ రావ్ ఆస్తులను తెలంగాణ ప్రజలకు పంచాలనీ సవల్**
- **ఏఎంసీ చైర్మన్లు మీసం మహేందర్, దేవులపల్లి యాదగిరి**

**మన దునియా,సిద్దిపేట:సెప్టెంబర్ 19**

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అధికారం అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నేతలు, కల్వకుంట్ల కుటుంబం అవినీతి మూలంగానే రాష్ట్రం అప్పుల ఊబీలో కూరుకుపోయి ందని చిన్నకోడూ



రు, నంగునూరు ఏఎంసీ చైర్మన్లు మీసం మహేందర్, దేవులపల్లి యాదగిరిలు ఆరోపించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు భూములను ఎలా దోచుకున్నారు స్పష్టంగా వెల్లడించారన్నారు. కేటీఆర్, హరీష్ రావ్ లు ముఖ్యమంత్రిపై మాట్లాడుతున్న చిల్లర మాటలు చూసి ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి పట్ల చులకనగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక 22ఏ పై పదే పదే సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లడం ఏమిటన్నారు. హరీష్ రావ్ మొట్టమొదట మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుపెట్టుకోవాలన్నారు. హరీష్ రావ్ ఉద్యమ సమయం నుండి నేటి వరకు వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు కనబడుతుందన్నారు. హరీశ్రావుతో పాటు తన అనుచరులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటూ అధికార దుర్వినియోగం చేవారన్నారు. నిజంగా అధికార దుర్వినియోగం చేయలేదని చిత్త శుద్ధి ఉంటే ఎన్నికల అఫ్ డవిట్ లో లేని రంగనపాయక సాగర్ ఫాం హౌస్ స్థలాన్ని పేదలకు పంపిణీ చేయాలని సవాల్ విసిరారు.

## నగరంలో వ్యభిచార గృహాలపై చీతాఫోర్స్? దాడి

**నగరంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో వ్యభిచార గృహాలపై శనివారం దాడులు నిర్వహించారు.నిజామాబాద్ మూడో టౌన్? పోలీస్?స్టేషన్? పరిధిలో..నగంరలోని మూడో టౌన్? పోలీస్?స్టేషన్? పరిధిలోని చంద్రశేఖర్? కాలనీలో పలు గృహాల్లో వ్యభిచారం జరుగుతోందనే సమాచారంతో చీతా ఫోర్స్? టీం దాడి చేసింది. ఈ క్రమంలో మహిళలతో పాటు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని రూరల్? పోలీస్?స్టేషన్?కు తరలించారు. ఈ సందర్భంగా చీతాఫోర్స్? సభ్యులు మాట్లాడుతూ.. తమ ఏరియాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ప్రజలు వెంటనే సంబంధిత పోలీస్?స్టేషన్?లో సమాచారం ఇవ్వాలని, లేదా 112కు ఫోన్? చేయాలని సూచించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## జన్వాడ ఫాంహౌస్ సందర్శించిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేల బృందం

**నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం కాంగ్రెస్ ఎంపీలు**

**పర్యటన లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మన దునియా,హైదరాబాద్ జన్వాడ:సెప్టెంబర్ 19**



జన్వాడ ఫామ్ హౌస్ ను సందర్శించిన కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలా పై ఫాం హౌస్ కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌసు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజా ప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే జన్వాడ ఫాంహౌస్ కు వచ్చామని తెలిపారు. ఫాంహౌస్ ను నాలాపై కట్టారని.. దీని నిర్మాణానికి అనుమతులు లేవన్నారు. ఫాంహౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని మల్లు రవి అన్నారు.

ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టారు – చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఫాంహౌస్ దగ్గరకు వస్తే ప్రదీప్ రెడ్డి కేసులు పెడతామన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు. అసలు ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ ఎగరవేస్తే రేవంత్రెడ్డిపై కేసు పెట్టారని మండిపడ్డారు. కేటీఆర్ స్నేహితుడే ప్రదీప్డి అని.. ఆయనకు ఫాంహౌస్ భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్లో అద్దెకు ఉంటున్నారని ప్రదీప్ చెప్పారని తెలిపారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని ఆరోపణలు గుప్పించారు. సత్యం రామలింగరాజు భూముల్లో ఫాంహౌస్ నిర్మించారని తెలిపారు. ఈ భూమలన్నీ శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్,మనోహర్ రెడ్డి,ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి,అనిల్ యాదవ్, మల్లు రవి, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్,అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు..

## మద్యం షాపుల రెన్యూవల్: ప్రభుత్వ ఫీజు చెల్లించాల్సిందేనన్న హైకోర్టు

- మద్యం షాపుల రెన్యూవల్ ఫీజుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సిందేనని స్పష్టీకరణ
- తుది తీర్పుకు లోబడి ఫీజు ఉంటుందని తెలిపిన ధర్మాసనం
- పిటిషనర్లు గెలిస్తే అదనపు మొత్తం సర్దుబాటు చేస్తామని ప్రభుత్వ హామీ
- ఓపెన్, రిజర్వ్ కేటగిరీల మధ్య ఫీజు వ్యత్యాసంపై యజమానుల పిటిషన్

**మన దునియా ,ఆంధ్రప్రదేశ్:సెప్టెంబర్ 19**

ఆంధ్రప్రదేశ్‌లో ఓపెన్ కేటగిరీ మద్యం దుకాణాల లైసెన్స్ పునరుద్ధరణ (రెన్యూవల్) రుసుము వివాదంపై హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజును చెల్లించి, లైసెన్స్ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని దుకాణ యజమానులను ఆదేశించింది. దరఖాస్తులకు సెప్టెంబర్ 21 ఆఖరి తేదీ కావడంతో ఈ ఉత్తర్వులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. రెన్యూవల్ ఫీజు తుది మొత్తం ఈ కేసులో వెలువడే తుది తీర్పునకు లోబడి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ పిటిషనర్లు విజయం సాధిస్తే, వారు చెల్లించిన అదనపు మొత్తాన్ని భవిష్యత్ లావాదేవీలలో సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ హామీని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ప్రస్తుతానికి నోటిఫై చేసిన ఫీజునే చెల్లించాలని సూచించింది.ఓపెన్ కేటగిరీ దుకాణాలకు, కల్లుగీత కేటగిరీ దుకాణాలకు మధ్య పునరుద్ధరణ ఎక్సైజ్ ట్యాక్స్ (=జు) విధింపులో ప్రభుత్వం వ్యత్యాసం చూపడాన్ని సవాలు చేస్తూ గుంటూరుకు చెందిన పలువురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నిబంధన వివక్షాపూరితమని, సంబంధిత జీవోలను రద్దు చేయాలని వారు కోరారు. వార్షిక ఆదాయంలో 38 శాతం రుసుముగా వసూలు చేస్తున్నారని పిటిషనర్లు వాదించారు.అయితే, లైసెన్స్ పునరుద్ధరణ అనేది పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరినీ బలవంతం చేయడం లేదని అడ్వొకేట్ జనరల్ స్పష్టం చేశారు. 38 శాతం రుసుము అనేది వార్షిక ఆదాయంపై కాదని, గతంలో చెల్లించిన లైసెన్స్ ఫీజులో 38 శాతం మాత్రమేనని ఆయన వివరణ ఇచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.




# తెలంగాణ రక్షణ పార్టీ బలోపేతంపై ఫోకస్

**బీఆర్ఎస్కు చెక్ పెట్టే వ్యూహం మహిళా చేతికి అర్బన్**

**సీఎం ఇంటిలిజెంట్ నిఘా వర్గాల ఆరా!**

**నిజామాబాద్ రూరల్ అధికార పార్టీలో గుబులు.**

**మన దునియా,నిజామాబాద్:సెప్టెంబర్ 19**



పుట్టింటి వారు తరిమేస్తే అత్తింటి వారు ఆదరించారని నిజామాబాద్ సభలో భావోద్వాగానికి గురైన కవిత రక్షణ సేవ ను సొంత జిల్లాలో బలోపేతం చెయ్యడానికి బలమైన కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బలమైన రాజకీయ వ్యవస్థగా మారాలనేది ఆమె ఆలోచన ఉంది. బీఆర్ ఎస్లో సుదీర్ఘ కాలం పనిచేసిన ఆమె పార్టీలోకి ఆశించిన మేరకు చేరికలు జరగలేదు. మాజీ ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతలు పార్టీని వీడకుండా ఎవరికీ వారే కట్టడి చేస్తూ వస్తున్నారు. ఒకరిద్దరు మాజీ లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తామ ని చెప్పనవారిని దగ్గరుండి మరీ సాగనంపారు. ఎంపీ రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేసిన కవిత జిల్లాలో రాజకీయ సమీకరణ సామాజిక వర్గాల ప్రభావంపై స్పష్టత ఉంది. అందుకే ఆమె వ్యూహాత్మకంగా పావులు కదుపుతు న్నారు. పార్టీఏర్పాటు తర్వాత సొంత జిల్లా నుంచి ఆదరణ కరువైందనే విమర్శలు వచ్చాయి. అందుకే పాంచజన్య సభ ను జిల్లాలో నిర్వహించారు. అటు నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో అధికార పార్టీకి చుక్కలు చూపిస్తున్నారు. అధికార పార్టీ నుండి కవిత పార్టీలోకి వెళ్లడానికి గ్రామాల నుండి సిద్ధమవడంతో సీఎం ప్రత్యేక నిఘ. ఇంటిలిజెన్స్ నిఘ వర్గాల ద్వారా ఆరా తీస్తున్నట్లు. విశ్వసనీయ సమాచారం. ప్రత్యేక బృందాలు ఆయా గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు. కాంగ్రెస్ నేతల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని ధర్పల్లి సిరికొండ ఇందల్వాయి. మోపాల్ జక్రాన్ పల్లి మండలాల్లో ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పిస్తున్నాడంతో కవిత వైపు ఎందరో ఆశావాదులు సర్పంచులు ఉప సర్పంచులు కవిత పార్టీలో చేరటానికి సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో విశ్లేషణలు పల్లెల్లో వినిపిస్తున్నాయి. ఏదేమైనా అధికార పార్టీకి గడ్డుకాలం ఎదురైందని చెప్పుకోవచ్చు. ప్రజలు అనుకుంటున్నారు. రెండు సంవత్సరాల లోపే అధికార పార్టీకి ప్రజల్లో రోజురోజుకీ వ్యతిరేకత మొదలవడంతో ఆ ఎమ్మెల్యేకు కంటిమీద కులుకు లేకుండా పోయింది. ప్రజలనుకుంటున్నారు. కష్టపడి జండా మోసిన కార్యకర్తలను పట్టించుకోవటం లేదంటూ ఆ పార్టీలో ఆవేదన వ్యక్తం చేస్తూ. వేరే పార్టీల వైపు చూస్తున్న కార్యకర్తలు సరైన టైంలో సొంత జిల్లాకు కొత్త పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తున్న కవిత సానుభూతితో గడపగడపన ఘన స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీకి ముగ్గ చూపడంతో పల్లెల్లో మార్పు రావాలి రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

ప్రత్యేక ఫోకస్

ఇంట గెలిచాక రచ్చ గెలవాలని భావించిన ఆమె పార్టీకి ఆయువు పట్టుగా చెప్తు పాంచజన్య సభ సకెన్స్ కోసం పరితపించారు. అంచనాలకు మించి జనస "మీకణ జరగడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో కదనోత్సవం కనిపించింది. సభ సూపర్ హిట్ తర్వాత కవిత గేర్ మార్చారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్ లో పార్టీ ని బలోపేతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేశారు. బలమైన సామాజికవర్గం నేతల కోసం ఆరా తెస్తూనే ఉన్నపలంగా పార్టీ మరింత క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే నేతలను ఆయా నియోజకవర్గాలకు ఇన్చార్జ్లకు నియమించారు. ముఖ్యం గా వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజనతో పాటు మహిళా రిజర్వేషన్లు సైతం అమల్లోకి వచ్చే అవకాశం ఉండడంతో అందుకు తగ్గట్టుగానే కవిత వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా మహిళా నేతలను సైతం క్షేత్ర స్థాయిలో పనిచేసేలా ఇప్పటినుంచే దిశా నిర్దేశం చేస్తు న్నారు. ముఖ్యంగా యువ మహిళా లనే ఆమె తెరమీదికి తెచ్చే ఆలోచనలో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో జెన్ ప్రాబల్యం ప్రభావం చూపే అవకాశం వుండడం తో ఆమె ముందస్తుగా యువ మహిళాలకు ముందుకు తెచ్చే కసరత్తులో ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ బీఆర్ యస్ పార్టీలో మహిళా నేతలున్న వారు ఇప్పటి తరంలో ఇమడ లేని పరిస్థితి అందుకే యువ తరంనే ప్రయోగించాలనేది కవిత ఎత్తుగడ ఉంది. అందుకే కీలకమైన అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ గా మోహిక రెడ్డిని నియమించారు. కేవలం రెండు నియోజవర్గాలకే ఇంచార్జ్ లను నియమించారు మొదటి దఫా లో ఈ రెండు సెగ్మెంట్ ల మీద ఎక్కువగా ఫోకస్ చేయ బోతున్నారు రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన మోహిక రెడ్డి ఎంట్రీ లోనేఅర్బన్ బాధ్యతలు ఇవ్వడం వ్యూహాత్మక ఎత్తుగడ గా చెప్తున్నారు రాబోయేరోజుల్లో అర్బన్ మహిళా రిజర్వ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఆయా పార్టీల్లో టికెట్ ల కోసం ముందు వరుస ఉండే మహిళా నేతలు 50 ఏళ్లకు పై బడిన వారే ఉన్నారు లేదంటే నేతల సతీమణులే వచ్చే ఛాన్స్ ఉంది. అందుకే జేన్ జి గా ఉన్న మోహిక రెడ్డి ని తెరమీదికి తెచ్చారు. మోహిక భర్త బొర్గం కు చిన్ను గౌడ్ కు యువత మంచి ఫాలోయింగ్ కూడా ఉంది. సామాజిక ఆర్థిక నేపథ్యం కూడా మోహిక కు ప్లస్ అవుతాయని ముఖ్యంగా యువత లో పార్టీ ప్రాబల్యం మరింత విస్తరించే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# ప్రజాభవన్‌లో ఘనంగా పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు





**కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 19**

హైదరాబాద్: ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క అశోక్ గారితో కలిసి కేక్ కట్ చేసి, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అశోక్ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, ములుగు జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కష్టకాలంలోనూ పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి కృషి చేయడం అశోక్ గారి ప్రత్యేకత అని సీతక్క పేర్కొన్నారు. ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పైడాకుల అశోక్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అశోక్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ | ఆదివారం | 20 | 2026



# గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు బ్యా గ్స్ పలకలను అందజేసిన ఎం ఈ ఓ





**మన దునియా, వాజేడు, సెప్టెంబర్ 19**

వాజేడు మండల పరిధిలో ని ఎడ్చెర్లపల్లి కొత్తూరు ముత్తారం పూసూరు జగన్నాధపురం మోట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్ పలకలను జగన్నాధపురం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పేద విద్యార్థుల పట్ల ఇంత మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బి షప్ మరి నేని జాకబ్ ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులను ఉద్దేశించిన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ రెడ్డి కలా ప్రసాద్ ముర్రం రాజేష్ కంతిముత్తయ్య లక్ష్మణరావు ఆదిశివ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి తీరంలో అప్రమత్తత అవసరం









- **గణేష్ నిమజ్జనం చేసే గోదావరి పరివాహక ప్రాంతాలైన నందిపేట మండలం ఉమ్మెడ, బాసర తీర ప్రాంతాలను శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ బ్రవేష్ మిశ్రా, సిపి సాయి చైతన్య లు అధికారులతో కలిసి పరిశీలించారు.**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా నందిపేట : గణేష్ నిమజ్జనం చేసే గోదావరి పరివాహక ప్రాంతాలైన నందిపేట మండలం ఉమ్మెడ, బాసర తీర ప్రాంతాలను శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ బ్రవేష్ మిశ్రా, సిపి సాయి చైతన్య లు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో అక్కడి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలపై సమీక్షించారు. నిమజ్జన కోసం ఏర్పాటు చేసిన క్రేన్లు, లైటింగ్, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే డీజే లను అనుమతించకూడదని చెప్పారు. వెంట అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ భుజంగారావు, అదనపు కలెక్టర్లు, ఏసీపీలు, ఆర్డీవోలు, తహసీల్దారులు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# దేవునిగూడలో ఎస్సై ఉదయ్ కిరణ్‌కు ఘన సన్మానం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్ 19:**

జన్నారం: మండలంలోని దేవునిగూడ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రెడ్డి సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ఎస్సై ఉదయ్ కిరణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో కూడా పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. పండుగ సందర్భంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై సూచించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడటంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. అనంతరం ఎస్సై గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మండప నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ప్రగతికి పి టి ఎం ఒక వారధి




**మన దునియా వాసి సెప్టెంబర్ 19**

ములుగు జిల్లా వాజేడు మండలం లోని చందుపట్ల ఎం పి యు పి ఎస్ పాఠశాలలో పేరెంట్స్ మరియు టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం కూడా భాగస్వాములు కావడం హర్షించదగ్గ విషయం మనీ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతి హాజరు ప్రవర్తన మరియు వ్యక్తిగత అభివృద్ధిపై తల్లిదండ్రులతో చర్చించేందుకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు ఇంటి వద్ద పిల్లల మీద అభ్యాసన సామర్థ్యాలపై పునర్చన చేయాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల్లో ప్రగతిని సాధించవచ్చు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుని సంతోష్ తోటి ఉపాధ్యాయులు బిక్షపతి నజీం మరియు పిల్లల పేరెంట్స్ గ్రామ సర్పంచ్ సంధ్యారాణి ఉప సర్పంచ్ ప్రసన్న పంచాయతీ కార్యదర్శి రవీందర్ గ్రామపంచాయతీ పాఠశాల సిబ్బంది గ్రామపెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు

కల్లడి పంచాయతీలో పంచాయితీ..

తాళం వేసి ప్రైవేట్ కార్మికుల నిరసన

మూడు నెలలుగా బిల్లుల కోసం ఎదురుచూపు

సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య నెలకొన్న విభేదాల ప్రభావం అభివృద్ధి పనులు, పంచాయతీ

మన దునియా స్పెషల్ ఫోకస్:

నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:

బాద్ జిల్లా ఆలూర్: ఆలూర్ మండలం కల్లడి

గ్రామపంచాయతీలో పాలన వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి. సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య నెలకొన్న విభేదాల ప్రభావం అభివృద్ధి పనులు, పంచాయతీ చెల్లింపులపై పడుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీ వ్యవహారాల్లో ఉప సర్పంచ్ పెత్తనం పెరిగిందని సర్పంచ్, కొందరు వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీకి సంబంధించిన కీలక నిర్ణయాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఉప సర్పంచ్ ఇస్సాపల్లి రాజు వ్యవహరిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పంచాయతీ ఖర్చులకు సంబంధించిన చెక్కులపై సంతకాలు చేయకపోవడంతో అభివృది పనులకు సంబంధించిన చెల్లింపులు నిలిచిపోయాయని సర్పంచ్ గంగోల్ల సుస్మిత ప్రళయ్ తేజ్ ఆరోపించారు.

మూడు నెలలుగా ఎదురుచూపులు

బిల్లుల కోసం

కల్లడి గ్రామంలో సుమారు మూడు నెలల క్రితం ప్రైవేట్ కార్మికులతో డ్రైనేజీ పనులు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. పనులకు సంబంధించిన తీర్మానం కూడా చేసినప్పటికీ ఇప్పటివరకు కార్మికులకు బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ చెక్కులపై సంతకం చేయకపోవడం వల్లే బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయని ఆమె ఆరోపించారు.గ్రామపంచాయతీకి తాళం.. కార్మికుల నిరసనబిల్లుల చెల్లింపులు ఆలస్యం కావడంతో తమకు రావాల్సిన కూలీ డబ్బులు చెల్లించాలని కోరుతూ ప్రైవేట్ కార్మికులు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో కార్యాలయానికి తాళం వేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తంచేసినట్లు సమాచారం. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని కార్మికులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ కార్యాలయానికి తాళం వేసే పరిస్థితి ఎందుకు వచ్చిందనే అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.సర్పంచ్-ఉప సర్పంచ్ విభేదాలతో సిబ్బంది ఇబ్బందులు? సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య నెలకొన్న విభేదాల మధ్య పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తదితర సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇరువర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో పరిపాలనా వ్యవహారాలు ప్రభావితమవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, కార్మికుల చెల్లింపులు వంటి అంశాలు ఆలస్యం కాకుండా అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# అత్యుత్తమ వైద్యసేవలతో ప్రజారోగ్యరక్షణలో అగ్రస్థానంలో నిలవాలి : ప్రత్తిపాటి

## రేషన్ కార్డులు పంపిణీ

**గ్రామ రెవెన్యూ పాలనాధికారి జిపిఓ సంతోష్**



**మోపాల్ మన దునియా :**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డ్ ప్రతి పేదవాడికి అందించాలని నేపథ్యంలో రేషన్ కార్డులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేసి రేషన్ కార్డులు మంజూరు చేశారు. మోపాల్ మండల తాసిల్దార్ రేఖ ఆదేశాల మేరకు గాంధీనగర్ గ్రామపంచాయతీ లో గ్రామ రెవెన్యూ పాలన అధికారి గుణ్ణం సంతోష్ రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అధికారులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్, సెక్రటరీ సునీత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి జాతీయ రహదారి పై ప్రమాదం

**వీధిదీపాలు లేక పేటలో మరో ప్రమాదం**

చిలకలూరిపేట పట్టణ నడిబొడ్డున అధికారుల నిర్లక్ష్యం మరోసారి ఓ పేదవాడి పాలిట శాపంగా మారింది. నరసరావుపేట సెంటర్ నుండి విజయా బ్యాంక్ వరకు జాతీయ రహదారిపై గత కొంతకాలంగా వీధిదీపాలు వెలగకపోవడంతో ఆ ప్రాంతం అంధకారంలో మగ్గుతోంది. చీకటి కారణంగా నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై వార్తా మాధ్యమాల ద్వారా అధికారుల దృష్టికి పదేపదే తీసుకెళ్లినా కనీస స్పందన కరువైంది. ఈ అధికారిక ఉదాసీనతకు తాజాగా మరో అమాయకుడు ప్రమాదానికి గురయ్యాడు సోనోవిజన్ షోరూమ్ ఎదురుగా దట్టమైన చీకట్లో వేగంగా వచ్చిన ఓ యాక్సెస్ స్కూటీ అదుపుతప్పి ఓ వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. బతుకుదెరువు కోసం సుదూర ప్రాంతమైన పార్వతీపురం మన్యం జిల్లా నుండి వలస వచ్చిన పోలిరాజు అనే కార్మికుడు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడి తలకు, కాలుకు బలమైన గాయం తగలడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోడ్లపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకెంతమంది అమాయకుల రక్తం చిందితే ఈ జాతీయ రహదారికి వెలుగులొస్తాయోనని ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి వీధిదీపాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## 'వెల్‌కమ్ '2' బేబీ గర్ల్'.. రెండో బిడ్డకు జన్మనిచ్చిన దీపికా పదుకొణే

**పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన బాలీవుడ్ నటి**

**ఇన్‌స్టాగ్రామ్ ద్వారా శుభవార్తను పంచుకున్న స్టార్ కపుల్**

**దీప్‌వీర్‌కు వెల్లువెత్తుతున్న శుభాకాంక్షలు**

**పెద్ద కూతురు దువాకు చెల్లి వచ్చిందంటూ ప్రముఖుల పోస్టులు**

బాలీవుడ్ స్టార్ కపుల్ రణ్‌వీర్ సింగ్, దీపికా పదుకొణే దంపతులకు రెండో బిడ్డ జన్మించింది. శనివారం దీపిక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ దంపతులకు ఇది రెండో సంతానం కాగా, ఇద్దరూ కుమార్తెలే కావడం విశేషం. ఈ శుభవార్తను రణ్‌వీర్, దీపికా దంపతులు తమ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల ద్వారా వెల్లడించారు. చిన్నారి పాదముద్రల ఫొటోను షేర్ చేస్తూ, 'వెల్‌కమ్ బేబీ గర్ల్, 19/9/2026, దువా, దీపిక, రణ్‌వీర్' అని పేర్కొన్నారు. దిష్టి తగలకూడదనే అర్థం వచ్చేలా ఎమోజీని కూడా జతచేశారు. ఈ పోస్ట్ చూసిన వెంటనే బాలీవుడ్ ప్రముఖులు, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ పోస్ట్‌పై నటి కృతి సనన్ స్పందిస్తూ, "అభినందనలు! దువాకు తోడుగా చెల్లెలు వచ్చింది. ఇది నిజంగా దేవుడి ఆశీర్వాదం" అని వ్యాఖ్యానించారు. గాయని శ్రేయా ఘోషల్, నటి కృతి కర్బందా, డిజైనర్ మసాబా గుప్తాతో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ జంటకు అభినందనలు తెలిపారు. బిడ్డ పుట్టడానికి ఒకరోజు ముందు, శుక్రవారం ఈ జంట ముంబైలోని ప్రసిద్ధ సిద్ధివినాయక ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి మొదటి కుమార్తె దువా జన్మించే ముందు కూడా వీరు ఆలయానికి వెళ్లి ఆశీస్సులు తీసుకోవడం గమనార్హం. రణ్‌వీర్, దీపిక దంపతులు 2018 నవంబర్‌లో ఇటలీ వేదికగా వివాహం చేసుకున్నారు. వీరికి 2024 సెప్టెంబర్ 8న మొదటి కుమార్తె దువా జన్మించింది.







**వైద్యారోగ్యశాఖ, ఆశ సిబ్బందికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచన**

**ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉత్తమ పనితీరు చూపండి.**

**నియోజకవర్గ స్థాయి వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి.**

ప్రజారోగ్య పరిరక్షణకోసం వైద్యారోగ్య శాఖ సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని, ప్రభుత్వ వైద్యసేవల అందించడంలో ఉత్తమ పనితీరు కనబరిచి, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట వైద్యారోగ్య శాఖ యంత్రాంగానికి సూచించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో జిల్లావైద్యారోగ్య అధికారి మన్మోహన్ ఆద్వర్యంలో పల్నాడు జిల్లా వైద్యధికారులందరితో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు.

అత్యుత్తమ వైద్యసేవలతోనే ప్రజలకు మెరుగైన ఆరోగ్యం..

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యుత్తమ వైద్యసేవలు అందినప్పుడే ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఈ దిశగా నియోజకవర్గ వైద్యారోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. స్థానికంగా ఉన్న కాటన్ పరిశ్రమల్లో ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు చిలకలూరిపేటలో అధికంగా ఉన్నారని, వారందరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సంపూర్ణ వివరాలు సేకరించాలని ఎమ్మెల్యే వైద్యారోగ్య సిబ్బందిని ఆదేశించారు. హెచ్.ఐ.వీ, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి ఆరోగ్యరక్షణలో నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. పేదల ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్టీఆర్ వైద్యసేవ పథకాన్ని సక్రమంగా వినియోగించాలని ఆయన సూచించారు. కొన్ని నెట్ వర్క్ ఆసుపత్రులు ఎన్టీ ఆర్ వైద్య సేవ పథకం లబ్ధిని పొందుతూనే, అదనంగా రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి చర్యలను ఎవరూ సమర్థించవద్దని ఎమ్మెల్యే



స్పష్టంచేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంజీని ప్రాజెక్ట్ ను నియోజకవర్గంలో సమగ్రంగా అమలు చేయాలని, వైద్యవిభాగం అధికారులు, సిబ్బంది ఉత్తమ పనితీరుతో ప్రజలకు చేరువ కావాలని ప్రత్తిపాటి సూచించారు. 108, 104 విభాగాల పనితీరు మెరుగుపడాలని, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలపై ప్రజల సంతృప్తిస్థాయి పెరగాలని ఆయన సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అందించే ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడాలన్నారు. సమీక్ష సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా వైద్యాధికారులు చంద్రశేఖర్, మాధవి లత, హనుమ, మురళీకృష్ణ, డాక్టర్లు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా టేకుమట్ల వైన్స్ ఇష్టారాజ్యం.!!

- మండలంలో మినీ వైన్స్‌లను తలపిస్తున్న బెల్ట్ షాపులు
- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- నిత్యం అందుబాటులో దుకాణాలు
- సీసాపై అదనంగా రూ.20 వసూలు
- తూతూమంత్రంగా ఎక్సైజ్ దాడులు
- ఆర్థికంగా చితికిపోతున్న సామాన్యులు
- కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**మన దునియా,టేకుమట్ల, జయశంకర్ భూపాలపల్లి:సెప్టెంబర్ 19**

ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధించినప్పటికీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో మాత్రం అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మండల కేంద్రంలోని వైన్ షాపుల నుంచి గ్రామాలకు మద్యం తరలిస్తూ.. గల్లి గల్లి లో బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు ఎక్సైజ్ పోలీస్ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ మద్యం మాఫియా పల్లెల్లో రాజ్యమేలుతోంది.

మత్తులో జోగుతున్న యువత

గ్రామాల్లో మద్యం అందుబాటులో ఉండటంతో, విద్యార్థులు, యువకులు మద్యానికి బానిసలవుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం దొరుకుతుండటంతో, గ్రామీణ వాతావరణం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. దీనివల్ల కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక సంక్షోభం, అనారోగ్య సమస్యలు పెరిగి, ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది.

అధిక ధరల దోపిడీ

ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకు విక్రయించాల్సిన మద్యాన్ని బెల్ట్ షాపుల్లో, కిరాణా షాపులలో అడ్డగోలుగా అధిక ధరలకు అమ్ముతున్నారు. క్వార్టర్ బాటిల్ లేదా బీర్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ 'స్టిక్కర్ దందా' ద్వారా నిర్వాహకులు ప్రతిరోజూ వేల రూపాయల అక్రమ సంపాదన గడిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి

అధికారికంగా మద్యం విక్రయించే షాపుల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు, ఇతర ఆదాయ మార్గాలకు బెల్ట్ షాపుల వల్ల భారీగా గండి పడుతోంది. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ మద్యం అమ్మడం నేరం. అయినప్పటికీ సిండికేట్ వ్యాపారులు ఇచ్చే ముడుపులకు ఆశపడి అధికారులు ఈ అక్రమ వ్యాపారాన్ని చూసీచూడనట్లు వ్యవహరిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇంటింటికి మద్యం సరఫరా

వైన్స్ యాజమాన్యం ఏకంగా ట్రాలీల ద్వారా, ఆటోల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులకు లిక్కర్ ను సరఫరా చేస్తున్నది. ఈ వాహనాలకు ఎవరు కూడా అడ్డుపడకుండా వైన్స్ యజమాన్యం ఓ ప్రైవేటు సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

అధికారుల చర్యలపై డిమాండ్

టేకుమట్ల మండల కేంద్రంలోని వైన్ షాపుల పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ మద్యం రవాణాపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కేవలం తూతూమంత్రంగా దాడులు చేయకుండా, పక్కా ప్రణాళికతో బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు. నిబంధనలు అతిక్రమించే వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేసి, గ్రామాల్లో మద్యం ఏరులై పారకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com